సొంత వైద్యం వద్దు

• బస్తీదవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నస్రీన్ సాహిబా



సొంత వైద్యం వాడి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా వైద్యుల సూచన మేరకు మందులు వాడి. కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఓపీ బిల్లులు చెల్లించలేమనుకుంటే ప్రభుత్వ ప్రాథమిక, బస్తీ దవాఖానాలకు రండి. మేము అవసరం ఉంటేనే పరీక్షలు చేస్తాం. తప్పదు అనుకుంటేనే హాస్పిటల్‌లో అడ్మిట్ కావాలని సూచిస్తాం. మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిలోఫర్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్ హాస్పిటల్‌కు మేమే రిఫర్ చేస్తాం. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డా. నస్రీన్ సాహిబా 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి)

వైద్యులను సంప్రదించకుండా యాంటి బయాటిక్స్ వాడొచ్చా?

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మెడికల్ షాపులో యాంటి బయాటిక్స్ అమ్మకూడదు. జ్వరం, జలుబు, దగ్గు ఇలా ఏదైనా ఒకటి, రెండు రోజులు కూడా చూడకుండానే కొందరు ముందు జాగ్రత్త పేరుతో యాంటి బయాటిక్స్ వాడేస్తున్నారు. ఇది ఒక్కోసారి ప్రాణాల మీదకొస్తుంది. మందులు వాడేటప్పుడు ఆ జబ్బు తీవ్రతను బట్టి వైద్యులు ఏ మెడిసిన్ ఎన్ని రోజులు వాడాలి... అప్పటికీ తగ్గకపోతే ఏ రకమైన టెస్టులు చేయాలనేది నిర్ణయిస్తారు. సొంతంగా యాంటి బయాటిక్స్ వాడడం సరికాదు.

డాక్టర్ల కంటే ఆర్ఎంపీలే జబ్బు త్వరగా తగ్గిస్తున్నారట?

పేషెంట్‌ను చూసి మందులు ఇస్తాం. యాంటి బయాటిక్స్ వాడకుండానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు. ఆర్ఎంపీలు ఇష్టారీతిన వ్యవహరించడం సరికాదు. వారికి ఉన్న పరిమితులకు లోబడి వైద్యసేవలు అందించాలి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలలో ఉచితంగా సేవలు పొందవచ్చు. డాక్టర్ ఫీజు ఉండదు.. మందులు కొనాల్సిన అవసరం ఉండదు.

రోగులకు కౌన్సెలింగ్ వల్ల సత్ఫలితాలున్నాయా?

రోగి చరిత్ర తెలుసుకోకుండా మెడిసిన్ రాసిస్తే అప్పటి వరకు ఒకే... కానీ దానికి శాశ్వత పరిష్కారం లభించదు. రోగి కుటుంబం, నివాసముండే ప్రాంతం, పని విధానం తెలుసుకుంటే ఆ జబ్బు ఎందుకు వస్తుందనేది కనిపెట్టవచ్చు. బస్తీ దవాఖానాకు వచ్చే ప్రతి రోగిని కౌన్సెలింగ్ చేసి తగిన జాగ్రత్తలు పాటించమని సూచిస్తాం.

ఏ వయస్సు వారు మధుమేహం, హైపర్ టెన్షన్ పరీక్షలు చేయించుకోవాలి?

ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా మధుమేహం, హైపర్ టెన్షన్ కామన్ అయ్యాయి. చిన్న పిల్లలు కూడా వీటి బారినపడుతున్నారు. కనీసం 30 ఏళ్లు నిండిన పురుషులు, స్త్రీలు పరీక్షలు చేయించుకుంటే బాగుంటుంది. ఇవే కాకుండా థైరాయిడ్, అస్తమా, కొలెస్ట్రాల్ కూడా ఎక్కువ మందిలో కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ రోజు వారిలో ఆరోగ్య పరంగా మార్పులు వచ్చినప్పుడు వెంటనే జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించాలి.

రోగులకు మీరిచ్చే సలహాలేంటి?

పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రభుత్వ ఆస్పత్రులు, బస్తీ దవాఖానాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. తప్పని పరిస్థితి అయితేనే గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, నిమ్స్ ఆస్పత్రుల్లో అడ్మిట్ కోసం పంపిస్తున్నాం. దీనివల్ల రోగికి పైసా ఖర్చు లేకుండా అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచితంగా ట్రీట్‌మెంట్ పొందవచ్చు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.41, వంకాయ రూ.40, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.30, బజ్జి మిర్చి రూ.33, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.26, బీన్స్ రూ.47, క్యారెట్ రూ.60, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.38, చిక్కుడు కాయ రూ.55, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.50, క్యాప్సికం రూ. 60, ఆలుగడ్డ రూ. 39, కీర రూ. 22, దోసకాయ రూ. 28, సొరకాయ రూ. 20, పొట్లకాయ రూ.23, కంద రూ.55, ఉల్లిపొరక రూ. 55, ఉల్లిగడ్డ రూ. 54, మామిడి కాయ రూ. 15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ. 40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.70, లోబా రూ.35, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కుమారుడిని కిడ్నాప్ చేశామని రూ.90 వేలు కాజేశారు

బంజారాహిల్స్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కుమారుడు కిడ్నాప్ అయ్యాడని వచ్చిన ఓ నకిలీ ఫోన్ కాల్‌కు భయపడిన తల్లి తన సోదరి చేత రూ.90 వేలను సైబర్ నేరగాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేయించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లో నివసించే పూజా రౌతేలా మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తుంది. ఈ నెల 25న జార్ఖండ్‌లో ఉండే ఆమె సోదరి మీనాక్షి చౌదరి ఫోన్ చేసి తన కుమారుడు కిడ్నాప్ అయినట్లు ఫోన్ వచ్చిందని ఓ ఫోన్ నంబర్ ఇచ్చి డబ్బు బదిలీ చేయాలని కోరింది. ఈమేరకు పప్పు అనే వ్యక్తికి మూడు దఫాలుగా పూజా రౌతేలా 90 వేల రూపాయలు బదిలీ చేసింది.

అయితే కాసేపటి తర్వాత మీనాక్షి ఫోన్ చేసి తనకు వచ్చింది ఫేక్ కాల్ అని, తన కుమారుడు ఇంటికి వచ్చాడని చెప్పింది. మోసపోయినట్లు గ్రహించిన పూజ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.





నీరు వృథా

భరత్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకు నీటిని కొందరు వృథా చేస్తున్నారు. ఈ నీరంతా రోడ్డుపై పారుతోంది. దీనిని ఎవ్వరు పట్టించు కోకపోగా, రోజూ ఇది మామూలే అని స్థానికులు చెప్పుకోవడం పరిపాటిగా మారింది. జలమండలి అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కూరగాయలు, ఆకుకూరలు అమ్మేందుకొచ్చే రైతులు, వ్యాపారులు కోరుతున్నారు.

- ఫతేనగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి)

రూ. 26 లక్షలతో మదర్సాకు సోలార్ ప్లాంట్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన ఆదుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట మదర్సా సిరాజుల్ ఉలుంలో రూ. 26లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్‌ను బుధవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుతన్న మదర్సాలో కరెంటు బిల్లులు చెల్లించలేక అవస్థలు పడుతున్న మౌల్‌సాబ్‌కు అండగా నిలిచేందుకు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేటర్ నర్సింహయాదవ్, మదర్సా పెద్దలు మాట్లాడుతూ... ఎమ్మెల్యే కృష్ణారావు సొంత నిధులతో మదర్సాలో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గొప్ప మనసును చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో మౌలానా ఖలీద్, మౌలానా సాబీర్, ఆలం, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రెజంగయ్య, ఎజాజ్, హరినాథ్, గౌసొద్దీన్, ఇర్ఫాన్, మెహరాజ్, కబీర్ తదితరులు పాల్గొన్నారు.



సోలార్ ప్లాంట్‌ను ప్రారంభిసున్న ఎమ్మెల్యే కృష్ణారావు

టీటీడీ చైర్మన్‌కు సత్కారం



కేపీహెచ్‌బీకి చెందిన టీడీపీ యువ నాయకుడు కొర్రపాటి కిషోర్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడుని బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన పలువురు అభిమానులు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 27(ఆంధ్రజ్యోతి)

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యాధికారి విజయకుమారి

హైదర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి కూకట్‌పల్లి హైస్కూల్‌ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుతో పాటు బోధన జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, హెచ్ఎం సురేందర్‌రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

బాడీ బిల్డర్లకు అభినందనలు



బాడీ బిల్డర్లను అభినందిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వరరావు

హైదర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి ఆర్ఆర్‌నగర్‌లోని పవర్ ఫిట్నెస్ జిమ్‌కు చెందిన పంకజ్‌కుమార్ మౌర్య, రంజిత్ బాడీ బిల్డర్లు థాయిలాండ్‌లో నిర్వహించిన-2024 మిస్టర్ వరల్డ్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్‌లో సత్తా చాటి పతకాలు సాధించారు. వీరు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు తీసుకొచ్చి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోచ్ మొహమ్మద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కును ప్రారంభించండి



ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

హైదర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పాపిరెడ్డినగర్ ఆస్బెస్టాస్ కాలనీకి చెందిన హుడా పార్కు దాదాపు పూర్తి కావడంతో పాదచారులకు, చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని త్వరగా ప్రారంభించాలని బుధవారం స్థానికులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. పార్కును త్వరలో ప్రారంభిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. స్థానికులు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, రాజయ్య, సింగిరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్తీక దీపోత్సవం



పూజలో పాల్గొన్న మహిళలు

ఫతేనగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఫైఓవర్ రోడ్డులోని కనకదుర్గా, కాళిమాత, శీతలా దేవి ఆలయంలో బుధవారం కార్తీక దీపోత్సవం ఘనంగా జరిగాయి. మూడు రోజుల్లో కార్తీకమాసం ముగుస్తున్న నేపథ్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడు ధోర్బల కాశీనాథశర్మ మహిళలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వీధుల్లో చెత్తను తొలగించాలి



కార్పొరేటర్‌కు సమస్యను చూపిస్తున్న వృద్ధురాలు

ఫతేనగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్‌లో పారిశుధ్యం, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, పారిశుధ్య నిర్వహణ తదితర వాటిని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మూసాపేట సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వీధుల్లో చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేసేలా పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మూసాపేట సర్కిల్ డీఈ శంకర్, డివిజన్ ఏఈ రాధాకృష్ణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జమీల్, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, విజయ్‌కుమార్, వేణు, సాంబశివరెడ్డి, సోమయ్య, ఉమావతిగౌడ్, జ్యోతిగౌడ్ పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌ను పాత నగరానికి తరలించాలి



చార్మినార్ వద్ద టీడీపీ సభ్యత్వ నమోదులో అరవింద్ కుమార్‌గౌడ్ తదితరులు

చార్మినార్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పాతనగరానికి గవర్నర్ నివాసం రాజభవన్‌ను తరలించి సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలనాటికి పార్టీ బలం పుంజుకొని అధికారాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యత్వ నమోదును బుధవారం ఆయన చార్మినార్ వద్ద ప్రారంభించారు. తొలుత భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పాతనగరం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని తెలిపారు అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పాతనగర అభివృద్ధిని విస్మరించాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పాతనగరంలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి ప్రజల కోసం వెయ్యి పడకల ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని, సర్దార్ మహల్లో చార్మినార్ ఆయుర్వేద ఆస్పత్రిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ నియోజకవర్గం ఫోర్‌మన్ కమిటీ కో-ఆర్డినేటర్ నాగు నాగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పి.సాయిబాబా, మాజీ కార్పొరేటర్ శంకర్ ముదిరాజ్, సమన్వయ కమిటీ ప్రతినిధులు సురేందర్, ఎండీ అన్వర్, సీనియర్ నాయకులు షమీయుద్దీన్ రఫిక్, కప్ప కృష్ణగౌడ్, జోగేందర్‌సింగ్, సల్లా రాజ్‌కుమార్, శ్రీకాంత్, ఎంఏ రెహమాన్, అనిసుల్ రెహమాన్, వెంకట్‌సాయి, వరుణ్, వెంకటరమణ, శ్రీనివాస్, సుజాత, నాగరాజు యాదవ్, సలీం, యాదయ్యగుప్తా, శైలేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన స్వేచ్ఛ నాటకం



నాటకంలోని సన్నివేశం

రవీంద్రభారతి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మనసుకు నచ్చినట్లు, ఇష్టం వచ్చినట్లు విచ్చలవిడిగా ఏది పడితే అది చేయడం కాదు, స్వేచ్ఛ అంటే యథేచ్ఛ కాదు అనే ఇతివృత్తంగా సాగిన స్వేచ్ఛ నాటకం ఆలోచింపజేసింది. బుధవారం రవీంద్రభారతిలో రసరంజని సంస్థ ఆధ్వర్యంలో స్వేచ్ఛ నాటకాన్ని ప్రదర్శించారు. విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ సమర్పించిన ఈ నాటకానికి మూలకథ పి.ఎస్.నారాయణ, నాటకీకరణ పరమాత్ముడి శివరాం, దర్శకత్వం బి.ఎం.రెడ్డి అందజేశారు. స్వేచ్ఛ ఎలా ఉండాలి ఎంత వరకు ఉండాలి అనే సారాంశాన్ని పంచారు. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి నటీనటులను సత్కరించి అభినందించారు. కాసేపు టికెట్ విక్రయం కేంద్రం వద్ద కూర్చున్నారు. ఇంతలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ వచ్చి టికెట్ కొన్నారు. ఈ సందర్భంగా రమణాచారి టికెట్లను విక్రయించారు. పలువురు ప్రముఖులు కళాకారులను సత్కరించి అభినందించారు.

27 రోజులుగా మృత్యువుతో పోరాడి..

• తుదిశ్వాస విడిచిన చిన్నారి



జస్మిత (ఫైల్)

కుషాయిగూడ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): దాదాపు నెలరోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్నచర్లపల్లి వెంకటరెడ్డినగర్‌లో ఉంటున్న సాయికుమార్ పార్కింగ్ ప్లేస్‌లోని తన కారులో క్యాన్‌లో తెచ్చిన పెట్రోల్‌ను పోస్తుండగా కిందపడింది. ఈ నెల 1న దీపావళి పండుగకు ఇంటి ముందు వెలిగించిన దీపాలకు పెట్రోల్ అంటుకొని మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు తీవ్రంగా గాయాలపాలయ్యారు. ఓ బాలిక యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రెండురోజుల తర్వాత మృతిచెందింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న రాంబాబు కుమార్తె జస్మిత(4) అప్పటి నుంచి నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినది. ప్రమాదానికి కారణమైన ఇంటియజమానిని రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ రవికుమార్ తెలిపారు.

నిర్మాణ సామగ్రి పడి కార్మికుడి మృతి



పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భవనం వద్ద ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం, గ్రామానికి చెందిన కొల్లి తవిటి నాయుడు బతుకు దెరువు కోసం దూలపల్లి గ్రామానికి వలస వచ్చాడు. అతడు గోవా కర్రలు కడుతూ జీవనం సాగిస్తున్నాడు. దూలపల్లిలోని సహస్ర ఓమ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వద్ద గోవా కర్రలను నాయుడు ఇప్పుతుండగా, ఐదు అంతస్తులో ఉన్న మరో కార్మికుడు భవన నిర్మాణ సామాగ్రిని కిందికి వేయగా, అవి నాయుడు తలపై పడడంతో అక్కడిక్కకడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి క్రయ, విక్రయ దారుల అరెస్ట్

బంజారాహిల్స్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి నగరానికి గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్న వ్యక్తితో పాటు మరో ఏడుగురు వినియోగదారులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్-14 నందినగర్‌లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడిచేశాడు. సంతోష్ రౌత్ అనే వ్యక్తి ఒడిశా నుంచి గంజాయి తీసుకువచ్చి చిన్న ప్యాకెట్లుగా చేసి రూ.700-800 చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు సంతోష్‌తోపాటు గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన కోటకొండ బన్నీ, పులిచింతల నరేష్, కాత్రావత్ గణేష్, జహీర్, అఖిల్, యూసుఫ్, షాబాజ్‌ఖాన్‌లను అరెస్టు చేశారు.

సాయిబాబాపై ఆరోపణలు అవాస్తవం

● గోరక్ష మహదేవ్ గాడిల్కర్

మన్సూరాబాద్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): షిరిడీ సాయిబాబా ఒక మతానికి చెందిన వాడని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఇలాంటి ఆరోపణలు చేసిన వారికి తగిన బుద్ధి చెబుతామని షిరిడీ సాయిబాబా సంస్థాన్ సీఈవో గోరక్ష మహదేవ్ గాడిల్కర్ హెచ్చరించారు. షిరిడీ సాయి భక్తఐక్య వేదిక ఆధ్వర్యంలో నాగోల్‌లోని దేవకి కన్వెన్షన్‌లో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షిరిడీ సాయిబాబా మందిరాల నిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సాయినాథుడిపై కొంతమంది అసత్య ప్రచారం చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. బాబా ఒకే మతానికి చెందిన వాడు కాదని మరాఠి సచరిత్రలో పేర్కొన్నారని, ఎంతోమంది రుజువు కూడా చేశారన్నారు. సాయిబాబాపై వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బాబా భక్తులకు ధైర్యం నింపేందుకు ఏర్పడిన షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ్య, కార్యదర్శి పీవీ సాయి, కోశాధికారి గుండా మల్లయ్య, ఇతర సభ్యులను ఆయన అభినందించారు.

భక్తుడికే సాయినాథుడి లీలలు తెలుసు

తల్లిదండ్రుల గురించి ఒక బిడ్డకు మాత్రమే ఎలా తెలుస్తుందో, సాయినాథుడిని ఆరాధించే భక్తుడికే ఆయన లీలల గురించి తెలుస్తుందని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ పేర్కొన్నారు. షిరిడీ సాయిబాబా మతంను గూర్చి బ్రిటీష్ కాలం నుంచే వచ్చిన అసత్య ప్రచారాల్లో నిజం లేదని ఆధారాలతో చూపారని, బాబా ఒక మతానికి మాత్రమే చెందిన వాడు కాదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోరక్ష మహదేవ్ గాడిల్కర్, చిత్రంలో ధనుంజయ్య, గుండా మల్లయ్య తదితరులు

అసత్య ప్రచారాన్ని తిప్పికొడదాం

రాష్ట్రంలోని షిరిడీ సాయిబాబా నిర్వహణ కమిటీ సభ్యులంతా ఒక్కటై సాయిబాబాపై అసత్య ప్రచారాన్ని తిప్పి కొడదామని ఐక్య వేదిక అధ్యక్షుడు చింతపల్లిలోని శ్రీషిరిడీ సాయిబాబా సంస్థాన్ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య పేర్కొన్నారు. సమావేశం అనంతరం అతిథులను ఐక్యవేదిక సభ్యులు సన్మానించారు, సమావేశంలో ఐక్యవేదిక సభ్యులు శ్యామ్‌కుమార్, కె.సాయిబాబా, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతు, వెంకట్రాంరెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, రవీంద్రబాబు, సాయిబాబా, ప్రసాద్‌రావు, హరిప్రసాద్‌రావు, ఎం.ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు బాధితుల ఖాతాల్లోకి

● రెండు వేర్వేరు కేసుల్లో రూ.8.16 లక్షల రికవరీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రెండు వేర్వేరు కేసుల్లో సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బును హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు బాధితుల ఖాతాలో జమ చేయించారు. నగరానికి చెందిన మహిళ(52)కు ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు, మనీ లాండరింగ్ కేసుల్లో తన బ్యాంకు ఖాతాలు వినియోగించారని, అరెస్ట్ తప్పదని బెదిరించారు. కేసుల నుంచి బయటపడాలంటే డబ్బు కట్టాలని భయపెట్టి ఆమె వద్ద నుంచి రూ.4,22,560 వసూలు చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో వెంటనే రంగంలోకి దిగిన సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల ఖాతాను గుర్తించి ఫ్రీజ్ చేశా రు. కోర్టు ఆదేశాల మేరకు బాధితురాలి డబ్బు రూ.4,22,560 ఖాతాలో జమ చేయించారు.

మరో కేసులో..

పార్ట్‌టైంజాబ్ పేరుతో నగరానికి చెందిన మహిళ(49)ను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె వద్ద నుంచి పలు దఫాలుగా రూ.7,65,110 వసూలు చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించగా.. సైబర్‌క్రైం అధికారులు మోసగాళ్ల బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేయించారు. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు నుంచి రూ.4,23,667లను బాధితురాలి ఖాతాలో జమ చేయించారు.

సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై కేసు

● భగీరథమ్మ చెరువులో మట్టి డంపింగ్



భగీరథమ్మ చెరువుఎఫ్‌టీఎల్ స్థలంలో నింపిన మట్టి

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భగీరథమ్మ చెరువులో మట్టిపోసిన సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుల్లో మట్టిపోయకుండా హైడ్రా గత కొంతకాలంగా నిఘా పెట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 3గంటల సమయంలో టిప్పర్లతో భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణ వ్యర్థాలు, మట్టిని పోస్తుండగా హైడ్రాకు చెందిన డీఆర్ఎఫ్ బృందాలు గుర్తించాయి. ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ అధికారులకు హైడ్రా తనిఖీ బృందాలు సమాచారమివ్వడంతో ఇరిగేషన్ ఏఈ రాయదుర్గం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు జేసీబీ (నం.27సి3482)తో మట్టిని చదును చేస్తుండగా గుర్తించి, జేబీసీ యజమాని దున్నపోతు సురేష్, జేసీబీతో మట్టిని తరలించిన సంధ్య కనస్ట్రక్షన్ యజమాని శ్రీధర్‌రావుతో పాటు వెంకటేశ్వరరావు, సుంకర వీర వెంకట సత్యనారాయణ మూర్తి, మణికంఠలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారుల కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పేదింటి అమ్మాయిల వివాహానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి(పార్ట్) డివిజన్ల పరిధిలోని 173 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,73,20,068 విలువైన చెక్కులను బుధవారం ఆయన తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 173 మందికి చెక్కులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, కాశీనాథ్ యాదవ్,శ్రీధర్ రెడ్డి, ఎల్లంనాయుడు, అష్రఫ్, పోశెట్టిగౌడ్,శ్రీహరి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని అధికారులు తెలిపారు. విజేత సూపర్ మార్కెట్, ఆల్విన్ కాలనీ క్రాస్‌రోడ్, ఆర్‌బీఆర్ అపార్ట్‌మెంట్స్ లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, శారదస్కూల్, మియాపూర్ ఎక్స్‌రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రాజీవ్‌గృహకల్ప ఫీడర్ పరిధిలో..

రాయదుర్గం, ఆంధ్రజ్యోతి : రాజీవ్‌గృహకల్ప 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యా హ్నం ఒంటి గంట వరకు రాజీవ్‌గృహకల్ప, పాపిరెడ్డి కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆల్ ఇండ్ కాలనీ, సుదర్శన్‌నగర్‌ల్లో విద్యుత్ ఉండదన్నారు.



మదీనగూడలోని సమస్యలను పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, స్థానికులు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మియాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం ముందుకెళ్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన హఫీజ్‌పేట డివిజన్ మదీనగూడ సాయి కాలనీలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డును పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్ల నిర్మాణం చేయాలని, పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరిగౌడ్, శివకుమార్, ప్రసాద్, కిషోర్, రవి, భాను, చలపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపేట నివాసి హనుమంత్ అత్యవసర వైద్యచికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి రూ. 2.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

సుందరేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా పీజేఆర్‌నగర్‌లోని రాజరాజేశ్వరి సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్, హిమబిందు, వాస్తు సిద్ధాంతి సురేష్, సత్యనారాయణ, సుజాత, వసంత, రవి, రామారావు, హరినాథ్‌గౌడ్, శివ రెహ్మాన్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డర్లకు అభినందనలు



బాడీ బిల్డర్లను అభినందిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వరరావు

హైదర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి ఆర్‌ఆర్‌నగర్‌లోని పవర్ ఫిట్నెస్ జిమ్‌కు చెందిన పంకజ్‌కుమార్ మౌర్య, రంజిత్ బాడీ బిల్డర్లు థాయిలాండ్‌లో నిర్వహించిన-2024 మిస్టర్ వరల్డ్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్‌లో సత్తాచాటి పతకాలు సాధించారు. వీరు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు తీసుకొచ్చి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోచ్ మొహమ్మద్ జమీర్ పాల్గొన్నారు.

సాయిబాబాపై ఆరోపణలు అవాస్తవం

● గోరక్ష మహదేవ్ గాడిల్కర్

మన్సూరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): షిరిడీ సాయిబాబా ఒక మతానికి చెందిన వాడని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఇలాంటి ఆరోపణలు చేసిన వారికి తగిన బుద్ధి చెబుతామని షిరిడీ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష మహదేవ్ గాడిల్కర్ హెచ్చరించారు. షిరిడీ సాయి భక్తఐక్య వేదిక ఆధ్వర్యంలో నాగోల్‌లోని దేవకి కన్వెన్షన్‌లో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షిరిడీ సాయి బాబా మందిరాల నిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సాయినాథుడిపై కొంతమంది అసత్య ప్రచారం చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. బాబా ఒకే మతానికి చెందిన వాడు కాదని మరాఠీ సచరిత్రలో పేర్కొన్నారని, ఎంతోమంది రుజువు కూడా చేశారన్నారు. సాయిబాబాపై వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బాబా భక్తులకు ధైర్యం నింపేందుకు ఏర్పడిన షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ్య, కార్యదర్శి పీవీ సాయి, కోశాధికారి గుండా మల్లయ్యలను ఆయన అభినందించారు.

- ● మొక్కల పెంపకంపై నగరవాసులకు పెరిగిన ఆసక్తి
- ● ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో కుండీల్లో .. కూరగాయలు, పూలు, పండ్ల మొక్కల పెంపకం
- ● నర్సరీల్లో అందుబాటులో అన్ని రకాల మొక్కలు

పచ్చని లోగిళ్లు!

గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంపై నగరవాసులకు మక్కువ పెరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చాలా మంది తమ ఇళ్లను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ప్రజల ఆసక్తిని గమనించిన కొందరు పలుచోట్ల నర్సరీలు ఏర్పాటు చేసి తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు.

ఇళ్లకు కొత్త శోభ..

మొక్కలను పెంచడం వల్ల ఇల్లు పచ్చదనం, రంగు రంగుల పూలతో అందంగా మారుతుంది. కొంతమంది ఇండోర్, ఔట్‌డోర్, ఆయుర్వేద, పండ్ల మొక్కలు పెంచుతున్నారు. ఎక్కువ మంది పచ్చదనం, పూల మొక్కలకు పెద్దపీట వేస్తున్నారు. మరికొందరు తమకున్న కొద్దిపాటి స్థలంలోనే పచ్చికబయిళ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. మొక్కలను పెంచుతున్న వారు ఉదయం, సాయంత్రం కొంత సమయం వాటితోనే గడుపుతున్నారు. మరికొందరు శని, ఆదివారాల్లో మొక్కల సంరక్షణ పనులతో బిజీ బిజీగా ఉంటున్నారు.

చిన్నపాటి స్థలంలోనే..

ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్‌మెంట్‌ల్లో నివాసం ఉంటున్న వారు తమ అభిరుచి మేరకు పండ్లు, కూరగాయలు, పూల మొక్కలను పెంచుతున్నారు. అపార్ట్‌మెంట్‌ల్లో నివాసం ఉంటున్నవారు కుండీల్లో మొక్కలను



నర్సరీల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలు

పెంచుతున్నారు. ఇక మిద్దె తోటలు సరేసరి. ఇళ్లపై కూరగాయలు, పూలు, పండ్లు పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మొక్కలకు డిమాండ్ పెరిగింది. పదేళ్ల క్రితం కూకట్‌పల్లి, అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన మొక్కలు విక్రయించేవారు. నగరం రోజురోజుకూ విస్తరించడంతో వ్యాపారులు సైతం నగర శివారుల్లో రోడ్ల పక్కన నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను విక్రయిస్తున్నారు. ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్, హఫీజ్‌పేట, మాదాపూర్, చందానగర్, అశోక్‌నగర్‌తో పాటు గచ్చిబౌలి, కొండాపూర్ తదితర ప్రాంతాలలో వివిధ కాలనీల్లో రోడ్ల పక్కన నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో నర్సరీలు ఏర్పాటు చేస్తున్నారు. కొంత మంది వ్యాపారులు, వారి కుటుంబాలు వీటిపైనే ఆధారపడి జీవిస్తున్నారు.



మిద్దెపై పెంచుతున్న మొక్కలు (ఫైల్)

ఆంధ్రా నుంచి దిగుమతి...

ఆంధ్రప్రదేశ్‌లోని కడియం, పలాస, రాజమండ్రిలోని పెద్దపెద్ద నర్సరీల్లో ఈ మొక్కలు పెంచుతున్నారు. నగరంలోని వ్యాపారులు అక్కడి నుంచి దిగుమతి చేసుకుని



వివిధ రకాల కుండీలు



చిన్నచిన్న నర్సరీల్లో విక్రయిస్తున్నారు. ఇక్కడ రూ.50 నుంచి రూ.2 వేల ధర గల మొక్కలు దొరుకుతున్నాయి. పండ్ల, తీగజాతితో పాటు పలురకాల గులాబీ మొక్కలు, ప్రత్యేక జాతి లెమన్‌గ్రాస్ మొక్కలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ మొక్కలను ఉదయం పూట ఇంటి బయట ఉంచి రాత్రి ఇంట్లో పెడితే దోమలు రావాని ప్రచారం ఉంది.

మట్టి, ఎరువు..

మొక్కల పెంపకానికి కావాల్సిన మట్టి, కంపోస్టు ఎరువును సైతం నర్సరీలోనే విక్రయిస్తున్నారు. వివిధ రంగుల్లో పూల కుండీలు, పింగాణీ, మట్టి, ప్లాస్టిక్‌తో తయారు చేసిన కుండీలు సైతం ఇక్కడ అమ్ముతున్నారు. తెలుగు ప్రజలు.. ముఖ్యంగా మహిళలు ఉదయం పూట ఆరాధించే తులసికోటలను సైతం నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయి.

ఆనందం ఇస్తోంది..

పదేళ్లుగా నర్సరీ నడుపుతున్నాను. కుటుంబ పోషణకు ఢోకా లేదు. పచ్చని చెట్లు, పూల మొక్కల మధ్య గడపడం మాకు ఆనందాన్ని ఇస్తోంది. భారీగా కాకుండా కొద్దిపాటి లాభాలతో నర్సరీ నడుపుతున్నాం. ఒకరిపై ఆధారపడకుండా మా స్వశక్తితో మరికొందరు కార్మికులకు జీవనోపాధి కూడా కల్పిస్తున్నాం.

- దుర్గారావు, నర్సరీ నిర్వాహకుడు

రూ. 26 లక్షలతో మదర్సాకు సోలార్ ప్లాంట్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన ఆదుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట మదర్సా సిరాజుల్ ఉలుంలో రూ. 26లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్‌ను బుధవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న మదర్సాలో కరెంటు బిల్లులు చెల్లించలేక అవస్థలు పడుతున్న మౌల్‌సాబ్‌కు అండగా నిలిచేందుకు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేటర్ నర్సింహయాదవ్, మదర్సా పెద్దలు మాట్లాడుతూ... ఎమ్మెల్యే కృష్ణారావు సొంత నిధులతో మదర్సాలో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గొప్ప మనసును చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో మౌలానా ఖలీద్, మౌలానా సాబీర్, ఆలం, బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రెజంగయ్య, ఎజాజ్, హరినాథ్, గౌసొద్దీన్, ఇర్ఫాన్, మెహరాజ్, కబీర్ పాల్గొన్నారు.



సోలార్ ప్లాంట్‌నుప్రారంభిసున్న ఎమ్మెల్యే కృష్ణారావు

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యాధికారి విజయకుమారి

హైదర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి కూకట్‌పల్లి హైస్కూల్‌ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుతో పాటు బోధన జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.



నాటకంలోని సన్నివేశం

ఆలోచింపజేసిన స్వేచ్ఛ నాటకం

రవీంద్రంభారతి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మనసుకు నచ్చినట్లు, ఇష్టం వచ్చినట్లు విచ్చలవిడిగా ఏదిపడితే అది చేయడం కాదు, స్వేచ్ఛ అంటే యథేచ్ఛ కాదు అనే ఇతివృత్తంగా సాగిన స్వేచ్ఛ నాటకం ఆలోచింపజేసింది. బుధవారం రవీంద్రభారతిలో రసరంజని సంస్థ ఆధ్వర్యంలో స్వేచ్ఛ నాటకాన్ని ప్రదర్శించారు. విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ సమర్పించిన ఈ నాటకానికి మూలకథ పీఎస్ నారాయణ, నాటకీకరణ పరమాత్ముడి శివరాం, దర్శకత్వం బి.ఎం.రెడ్డి అందజేశారు. స్వేచ్ఛ ఎలా ఉండాలి ఎంత వరకు ఉండాలి అనే సారాంశాన్ని పంచారు. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి నటీనటులను సత్కరించి అభినందించారు. కాసేపు టికెట్ విక్రయం కేంద్రం వద్ద కూర్చున్నారు. ఇంతలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ వచ్చి టికెట్ కొన్నారు. ఈ సందర్భంగా రమణాచారి టికెట్లను విక్రయించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కళాకారులను సత్కరించి అభినందించారు.

రాజ్‌భవన్‌ను పాత నగరానికి తరలించాలి

● టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్‌గౌడ్

చార్మినార్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పాతనగరానికి గవర్నర్ నివాసం రాజ్‌భవన్‌ను తరలించి సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బలం పుంజుకొని అధికారాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యత్వ నమోదును బుధవారం ఆయన చార్మినార్ వద్ద ప్రారంభించారు. తొలుత భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పాత నగరం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు పాతనగర అభివృద్ధిని విస్మరించాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పాతనగరంలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి ప్రజల కోసం వెయ్యి పడకల ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని, సర్దార్ మహల్లో చార్మినార్ ఆయుర్వేద ఆస్పత్రిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ నియోజకవర్గం ఫోర్‌మన్ కమిటీ కో-ఆర్డినేటర్ నాగు నాగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పి.సాయిబాబా, మాజీ కార్పొరేటర్ శంకర్ ముదిరాజ్, సమన్వయ కమిటీ ప్రతినిధులు సురేందర్, ఎండీ అన్వర్, సీనియర్ నాయకులు షమీయుద్దీన్ రఫిక్, కప్ప కృష్ణగౌడ్, జోగేందర్‌సింగ్, నల్లా రాజ్‌కుమార్, శ్రీకాంత్, ఎంఏ రెహమాన్, అనిసుల్ రెహమాన్, వెంకట్‌సాయి, వరుణ్, వెంకటరమణ, శ్రీనివాస్, సుజాత, నాగరాజు యాదవ్, సలీం, యాదయ్యగుప్తా, శైలేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చార్మినార్ వద్ద టీడీపీ సభ్యత్వ నమోదులో అరవింద్ కుమార్‌గౌడ్ తదితరులు

త్వరలో తీరనున్న రోడ్డు సమస్య

- ●రూ.4.31కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం
- ●పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మంజీర రోడ్డులో రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తీరనున్నాయని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. తాగునీటి పైపులైన్ల లీకేజీల కారణంగా మంజీర రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో రూ.40 కోట్లతో కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేశామని, త్వరలోనే ఇక్కడ సీసీరోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామని ఆయన అన్నారు. బుధవారం మంజీర రోడ్డులో హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి మైహోమ్ జ్యువెల్ వరకు రూ. 4.31కోట్లతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, మంజీర రోడ్డు సమస్యకు నేటితో పరిష్కారం లభించిందన్నా రు. పాతపైపులైన్లు తరుచు లీకేజీ అవుతుండటంతో రోడ్డు గుంతలమయంగా మారడంతో కొత్తలైన్లు ఏర్పాటు చేశామన్నారు. సుమారు 7 కిలో మీటర్ల మేర కొత్తలైన్లు వేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులను ప్రారంభించామని, ప్రజల కష్టాలు త్వరలో తీరుతాయన్నారు. నాణ్యత విష యంలో రాజీపడకుండా, సమయపాలన పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తామన్నారు.. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ స్రవంతి, ఏఈ ప్రతాప్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్, ఎండీ ఇబ్రహీం పాల్గొన్నారు.



అధికారులతో కలిసి సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ



భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో నింపిన మట్టి

భగీరథమ్మ చెరువులో మట్టి డంపింగ్..

సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై కేసు నమోదు

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భగీరథమ్మ చెరువులో మట్టి పోసిన సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుల్లో మట్టిపోయకుండా హైడ్రా గత కొంతకాలంగా నిఘా పెట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 3 గంటల సమయంలో టిప్పర్లతో భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణ వ్యర్థాలు, మట్టిని పోస్తుండగా హైడ్రాకు చెందిన డీఆర్‌ఎఫ్ బృందాలు గుర్తించాయి. ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ అధికారులకు హైడ్రా తనిఖీ బృందాలు సమాచారమివ్వడంతో ఇరిగేషన్ ఏఈ రాయదుర్గం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు జేసీబీ (నం.27సి3482)తో మట్టిని చదును చేస్తుండగా గుర్తించి, జేబీసీ యజమాని దున్నపోతు సురేష్, జేసీబీతో మట్టిని తరలించిన సంధ్య కన్‌స్ట్రక్షన్ యజమాని శ్రీధర్‌రావుతో పాటు వెంకటేశ్వరరావు, సుంకర వీర వెంకట సత్యనారాయణ మూర్తి, మణికంఠలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

బాధితుల ఖాతాల్లోకి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు

● రెండు వేర్వేరు కేసుల్లో రూ.8.16 లక్షల రికవరీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రెండు వేర్వేరు కేసుల్లో సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బును హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు బాధితుల ఖాతాలో జమ చేయించారు. నగరానికి చెందిన మహిళ(52)కు ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు, మనీ లాండరింగ్ కేసుల్లో తన బ్యాంకు ఖాతాలు వినియోగించారని, అరెస్ట్ తప్పదని బెదిరించారు. కేసుల నుంచి బయటపడాలంటే డబ్బు కట్టాలని భయపెట్టి ఆమె వద్ద నుంచి రూ.4,22,560 వసూలు చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో వెంటనే రంగంలోకి దిగిన సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల ఖాతాను గుర్తించి ఫ్రీజ్ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బాధితురాలి డబ్బు రూ.4,22,560 ఖాతాలో జమ చేయించారు.

మరో కేసులో..

పార్ట్‌టైం జాబ్ పేరుతో నగరానికి చెందిన మహిళ (49)ను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె వద్ద నుంచి పలు దఫాలుగా రూ.7,65,110 వసూలు చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించగా.. సైబర్‌క్రైం అధికారులు మోసగాళ్ల బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేయించారు. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు నుంచి రూ.4,23,667లను బాధితురాలి ఖాతాలో జమ చేయించారు.

నిర్మాణ సామగ్రి పడి కార్మికుడి మృతి

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భవనం వద్ద ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం, గ్రామానికి చెందిన కొల్లి తవిటినాయుడు బతుకు దెరువు కోసం దూలపల్లి గ్రామానికి వలస వచ్చాడు. అతడు గోవా కర్రలు కడుతూ జీవనం సాగిస్తున్నాడు. దూలపల్లిలోని సహస్ర ఓమ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వద్ద గోవా కర్రలను నాయుడు ఇప్పుతుండగా, ఐదు అంతస్తులో ఉన్న మరో కార్మికుడు భవన నిర్మాణ సామగ్రిని కిందికి వేశాడు అవి నాయుడు తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సర్వే..82.6 శాతం పూర్తి



గాజులరామారం సర్కిల్ కార్యాలయం

- 696 మంది ఎన్యూమరేటర్లతో గాజులరామార సర్కిల్‌లో
- డివిజన్లలో 96,238 నివాసాలు

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గాజులరామారం సర్కిల్ - 26లో పూర్తిచేయడానికి అధికారులు నిమగ్నమయ్యారు. ఇంటింటికీ ఎన్యూమరేటర్లు వెళ్లి సర్వే చేస్తుండగా స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తూ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూస్తున్నారు. ఏమాత్రం తప్పులు జరుగకుండా ప్రత్యేక ప్రణాళికతో నిర్వహిస్తున్నారు.

నాలుగు డివిజన్లలో

గాజులరామారం సర్కిల్ పరిధిలో గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్ సూరారం డివిజన్లలో 96.238 నివాసాలున్నాయి. డివిజన్లన్నింటికి కలిపి 696 ఎన్యూమరేటర్లతో సర్వే చేయిస్తున్నారు. సర్వేను పర్యవేక్షించేందుకు 70 మంది సూపర్‌వైజర్లు, ఒక స్పెషల్ ఆఫీసర్ కోఆర్డినేషన్‌లో ముందుకెళ్తున్నారు. 96238 నివాసాలకు గాను 79494 నివాసాలలో ఉంటున్న వారి వివరాలను సేకరించి 82.6 శాతం సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు. గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

100 శాతం పూర్తి చేస్తాం... డీసీ

గాజులరామారం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజల్లో ఇప్పటి వరకు 82.6 శాతం సర్వే పూర్తి చేశాం. ఇంటికి ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు మీరు లేకుంటే స్థానిక వార్డు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. గడువులోగా 100 శాతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



సర్వే తీరును పరిశీలిస్తున్న ఐఏఎస్, స్పెషల్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్(ఫైల్)

150 ఇళ్లు పూర్తి చేస్తేనే పారితోషికం: ఎన్యూమరేటర్

షాపూర్‌నగర్, నవంబరు (ఆంధ్రజ్యోతి): కులగణనలో భాగంగా గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్‌కాలనీలో ఇంటింటి సర్వేచేస్తున్న ఎన్యూమరేటర్ సర్వే వివరాలను తెలిపింది. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 150 ఇండ్లు కేటాయించారని, గత 20రోజుల నుంచి సర్వే చేస్తున్నట్లు తెలిపింది. ఒక్కో ఇంటికి సుమారు గంట సమయం కేటాయించాల్సి వస్తోందని, ఇంత వరకు ఇస్తామన్న పారితోషికం ఏమి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసింది. 150 ఇండ్లు పూర్తి చేసినవారికే ఇస్తామని చెప్పారని, ఇప్పటి వరకు తాను 80 ఇండ్లు పూర్తిచేశానని ఈ సందర్భంగా ఆమె తెలిపింది. సర్వే ఏవిధంగా చేస్తున్నారని ప్రశ్నించగా నిస్పాక్షకంగా, పారదర్శకంగా చేస్తున్నామని చెప్పింది. సర్వేలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని అధిగమించి పూర్తిస్థాయిలో సర్వేను చేస్తున్నామన్నారు.

వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు రెండురోజులే..

నీటి బిల్లుల చెల్లింపునకు గడువు

- జలమండలిలో పేరుకుపోయిన బకాయిలు
- బిల్లుల చెల్లింపునకు ముందుకురాని వినియోగదారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు (ఆంధ్రజ్యోతి): తాగునీటి బిల్లులు పెండింగ్ ఉన్న వారికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద చెల్లించేవిధంగా ప్రభుత్వం ఓ స్కీమ్‌ను ప్రవేశపెట్టిన సంగతి విదితమే. అయితే దీనికింద చెల్లింపులకు అక్టోబరు ఒకటి నుంచి నవంబరు 30వ తేదీ వరకు గడువు ఇచ్చింది. అయితే గడువు ముగియడానికి ఇంకా రెండు రోజులే ఉంది. అయినా బకాయిదారులు తాగునీటి బిల్లుల చెల్లింపునకు ముందుకురాకపోవడంతో అధికారులు బ్యానర్లు, ఇంటింటి ప్రచారం, మెస్సేజ్‌లు, కరపత్రాల ద్వారా ప్రజలను సంసిద్ధులను చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ జలమండలి డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో మొత్తం 84వేల 754నీటి కనెక్షన్లు ఉన్నాయి. బకాయిలు చెల్లించని వారు 3241మంది వరకు ఉన్నారు. అందులో డొమెస్టిక్ నీటి కనెక్షన్లు ఉండి



జలమండలి కార్యాలయం

ఉచిత నీటి పథకాన్ని వినియోగించుకొంటున్న లబ్ధిదారులూ ఉన్నారు.

దీంతో వడ్డీ, అపరాధ రుసుము, మీటరు మరమ్మతుల చార్జీలు కలుపుకొని 107 కోట్ల బిల్లులు జలమండలికి పేరుకుపోయాయి. బిల్లులు చెల్లించనివారు ఇప్పటికైనా ఈ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న నీటిబిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం ఇచ్చిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జలమండలి జీఎం అశోక్ ప్రజలకు సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని జలమండలికి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు.



- అశోక్, జీఎం, జలమండలి

ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధరించాలి

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సూపర్‌మ్యాక్స్ కంపెనీ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ అలంకారప్రాయంగా మారాయి. గత కొన్ని రోజులుగా ఇవి పనిచేయకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సిగ్నల్స్‌ను పునరుద్ధరించాలని వాహనదారులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని డీసీకి ఫిర్యాదు



డీసీ నర్సింహకు ఫిర్యాదు చేస్తున్న సుభాష్‌నగర్ వాసులు

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని గణేష్ గ్రౌండ్ అన్యాక్రాంతమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సందరంగా బుధవారం ఉప కమిషనర్ నర్సింహను కలిసి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వారు ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ పాఠశాల స్థలమని తెలిసినా గ్రౌండ్ చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చి నిర్మాణం చేపడుతున్నారని, డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి



కళాశాల అధ్యాపకులతో సీఐ గడ్డం మల్లేష్

- జీడిమెట్ల సీఐ

దుండిగల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవితంలో రోజురోజుకి ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సైబర్‌క్రైమ్‌ల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గైడ్ టు హెల్త్ అండ్ సైబర్ డిఫెన్స్‌పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిజ్జి కోచింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ న్యూట్రిషన్‌నిస్ట్ కొలిపాక సౌమ్య, ఎంఎల్‌ఆర్‌ఐటీ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆడపిల్లలకు అండగా ఉన్న చట్టాలు, ఆరోగ్య, డైట్ టిప్స్‌పై సూచనలు, సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, డీన్ రాధికాదేవి, హెచ్‌ఓడీ లు, బలరామ్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ సామగ్రి పడి కార్మికుడి మృతి



తవిటినాయుడు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భవనం వద్ద ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం, గ్రామానికి చెందిన కొల్లి తవిటి నాయుడు బతుకు దెరువు కోసం దూలపల్లి గ్రామానికి వలస వచ్చాడు. అతడు గోవా కర్రలు కడుతూ జీవనం సాగిస్తున్నాడు. దూలపల్లిలోని సహస్ర ఓమ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వద్ద గోవా కర్రలను నాయుడు ఇప్పుతుండగా, ఐదు అంతస్తులో ఉన్న మరో కార్మికుడు భవన నిర్మాణ సామగ్రిని కిందికి వేయగా, అవి నాయుడు తలపై పడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కమిషనర్ సాబేర్ అలీకి వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి : సీపీఎం

నిజాంపేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రగతినగర్ శ్మశానవాటికను వారు సందర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించి, శ్మశానవాటిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా బాచుపల్లి మండల సీపీఎం కార్యదర్శి బి. వెంకట్‌రామయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి దాదాపు 5 సంవత్సరాలు గడుస్తోందని, ఈకాలంలో శ్మశానవాటిక అభివృద్ధికి ఏ మాత్రం నోచుకోలేదన్నారు. చెత్త డంపింగ్ యార్డ్‌గా మారిన శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సాబేర్ అలీ మాట్లాడుతూ శ్మశానవాటిక అభివృద్ధి కోసం రూ. 20 లక్షలు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు చంద్ర శేఖర్, వెంకటేశ్వరరావు, సంతోష్, వెంకటరాజ్యం, అక్బర్, అలీ ఖాన్, ప్రభాకర్, వివి రావు, సుధాకర్, శ్రీనివాస్ ఉన్నారు.



రోడ్డుపైన లీకవుతున్న తాగునీరు

రోడ్డు పాలవుతున్న తాగునీరు

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : దాహార్తిని తీర్చే తాగునీరు రోడ్డు పాలవుతోంది. గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయ సమీపంలో తాగునీరు నెల రోజుల నుంచి పైపుల నుంచి లీకై రోడ్డుపై పారుతోంది. రోడ్డుపై నీరు లీకవుతుండటంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

షాపూర్‌నగర్‌లో..

లైన్‌మ్యాన్ల నిర్లక్ష్యం వల్ల తాగునీరు వృధాగా పోతుంది. గాజులరామారం ప్రధాన రహదారిలోని సీఎంఆర్ స్కూల్ ఎదురుగా ఉన్న హెచ్‌ఏఎల్ కాలనీకి సరఫరా అయ్యే నీరు మ్యాన్‌హోల్ లీకేజితో ఓవర్‌ఫ్లో కావడంతో నీరు వృధాగా పోతోంది. లైన్‌మ్యాన్లకు విషయం తెలిసినా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తాగునీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.



షాపూర్‌నగర్‌లో మ్యాన్‌హోల్ లీకేజీతో వృధాగా పోతున్న తాగునీరు

ఫుట్‌పాత్‌పై డబ్బాలను తొలగించాలి

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పాదచారుల నడవడానికి రోడ్డుకు ఇరువైపుల ఫుట్‌పాత్‌లను నిర్మించింది. అయితే గాజులరామారం డివిజన్‌లోని ఉషా ముళ్లపూడి ఆస్పత్రి నుంచి చంద్రగిరినగర్ వెళ్లే రోడ్డులో ఫుట్‌పాత్‌పై వ్యాపారులు శాశ్వతంగా డబ్బాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. గతంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు వాటిని తొలగించి ట్రాఫిక్‌కు, పాదచారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ మధ్యకాలంలో తొలగించిన స్థలంలోనే మళ్లీ డబ్బాలు, తోపుడుబండ్లను పెట్టి వ్యాపార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌పై వెలిసిన డబ్బాలను తొలగించాలని ఉషోదయ కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

నిజాంపేట , నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని బాచుపల్లి పోలీసులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్ వల్ల కలిగే ఇబ్బందులు, పరిణామాల గురించి విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ, డీఐ, సెక్టార్ ఎస్సైలు, కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన స్వేచ్ఛ నాటకం

రవీంద్రంభారతి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మనసుకు నచ్చినట్లు, ఇష్టం వచ్చినట్లు విచ్చలవిడిగా ఏదిపడితే అది చేయడం కాదు, స్వేచ్ఛ అంటే యథేచ్ఛ కాదు అనే ఇతివృత్తంగా సాగిన స్వేచ్ఛ నాటకం ఆలోచింపజేసింది.

బుధవారం రవీంద్రభారతిలో రసరంజని సంస్థ ఆధ్వర్యంలో స్వేచ్ఛ నాటకాన్ని ప్రదర్శించారు. విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ సమర్పించిన ఈ నాటకానికి మూలకథ పి.ఎస్.నారాయణ, నాటకీకరణ పరమాత్ముడి శివరాం, దర్శకత్వం బి.ఎం.రెడ్డి అందజేశారు. స్వేచ్ఛ ఎలా ఉండాలి ఎంత వరకు ఉండాలి అనే సారాంశాన్ని పంచారు. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి నటీనటులను సత్కరించి అభినందించారు. కాసేపు టికెట్ విక్రయం కేంద్రం వద్ద కూర్చున్నారు.

ఇంతలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ వచ్చి టికెట్ కొన్నారు. ఈ సందర్భంగా రమణాచారి టికెట్లను విక్రయించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కళాకారులను సత్కరించి అభినందించారు.



భగీరథమ్మ చెరువుఎఫ్‌టీఎల్ స్థలంలో నింపిన మట్టి

భగీరథమ్మ చెరువులో మట్టి డంపింగ్..

సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై కేసు

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భగీరథమ్మ చెరువులో మట్టిపోసిన సంధ్య కన్‌స్ట్రక్షన్‌పై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుల్లో మట్టిపోయకుండా హైడ్రా గత కొంతకాలంగా నిఘా పెట్టింది.

ఈ నేపథ్యంలో బుధవారం ఉద యం 3 గంటల సమయంలో టిప్పర్లతో భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణ వ్యర్థాలు, మట్టిని పోస్తుండగా హైడ్రాకు చెందిన డీఆర్‌ఎఫ్ బృందాలు గుర్తించాయి. ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ అధికారులకు హైడ్రా తనిఖీ బృందాలు సమాచారమివ్వడంతో ఇరిగేషన్ ఏఈ రాయదుర్గం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు జేసీబీ (నం.27సి3482)తో మట్టిని చదును చేస్తుండగా గుర్తించి, జేబీసీ యజమాని దున్నపోతు సురేష్, జేసీబీతో మట్టిని తరలించిన సంధ్య కనస్ట్రక్షన్ యజమాని శ్రీధర్‌రావుతో పాటు వెంకటేశ్వరరావు, సుంకర వీర వెంకట సత్యనారాయణ మూర్తి, మణికంఠలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.



స్వెట్టర్లు కొంటున్న కొనుగోలు దారులు

స్వెటర్లకు గిరాకీ

పేట్‌బషీరాబాద్, నవంబరు (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో మార్పు, చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ఉన్ని దుస్తులు కొనుగోలు చేసేందుకు రోడ్డుపక్కన ఏర్పాటుచేసిన వీధివ్యాపారుల వద్ద ప్రజలు రోజురోజుకు పెరుగుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్రా, కొంపెల్లి ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు సాగిస్తున్న వారివద్ద ఉన్ని దుస్తులను కొనేందుకు ఎగబడుతున్నారు. ధరలు కూడా అందుబాటులో ఉండటంతో గిరాకీ బాగా ఉంది.

27 రోజులు మృత్యువుతో పోరాడి.. తుదిశ్వాస విడిచిన చిన్నారి



జస్మిత (ఫైల్)

కుషాయిగూడ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): దాదాపు నెలరోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్నచర్లపల్లి వెంకట్ రెడ్డినగర్‌లో ఉంటున్న సాయికుమార్ పార్కింగ్ ప్లేస్‌లోని తన కారులో క్యాన్‌లో తెచ్చిన పెట్రోల్‌ను పోస్తుండగా కిందపడింది. ఈ నెల 1న దీపావళి పండుగకి ఇంటి ముందు వెలిగించిన దీపాలకు పెట్రోల్ అంటుకొని మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు తీవ్రంగా గాయాలపాలయ్యారు. ఓ బాలిక యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రెండురోజుల తర్వాత మృతిచెందింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న రాంబాబు కుమార్తె జస్మిత(4) అప్పటి నుంచి నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినది. ప్రమాదానికి కారణమైన ఇంటియజమానిని రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ రవికుమార్ తెలిపారు.



గౌరీశంకర్‌గౌడ్ తల్లిని ఓదారుస్తున్న మాజీమంత్రి కేటీఆర్

గౌరీ శంకర్‌గౌడ్‌కు నివాళులు అర్పించిన నాయకులు

జీడిమెట్ల, నవంబరు (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గౌడసంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత బి.లింగంగౌడ్ తనయుడు బి. గౌరీ శంకర్‌గౌడ్ దశదిన కార్యక్రమం చింతల్ చంద్రానగర్, రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయశేఖర్‌గౌడ్ నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై, గౌరీశంకర్‌గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ నాయకులు, గౌడసంఘం సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.



రోడ్డుపై పడి ఉన్న ప్లాస్టిక్ డివైడర్లు

ప్లాస్టిక్ డివైడర్లను ఏర్పాటు చేయాలి

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం గ్రామ చౌరస్తా నుంచి మహదేవపురం చౌరస్తా వరకు రోడ్డు మధ్యలో ప్రమాదాలు ప్లాస్టిక్ డివైడర్లను అధికారులు ఏర్పాటు చేశారు. కానీ వాహనదారులు ట్రాఫిక్ సమయాల్లో వాటి పైనుంచి వెళ్తుండటంతో విరిగిపోతున్నాయి. అధికారులు స్పందించి విరిగిపోయిన వాటి స్థానంలో కొత్తవి ప్లాస్టిక్ డివైడర్లను ఏర్పాటు చేయాలని పలు కాలనీల వాసులు కోరుతున్నారు.



విద్యార్థులకు ఫీజును ప్రధానోపాధ్యాయుడికి అందజేస్తున్న బుచ్చిరెడ్డి

పేద విద్యార్థులకు అండగా ఉంటా

షాపూర్‌నగర్, నవంబరు (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ పరిధిలోని సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 20 మంది పేద విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు చౌదరిగారి బుచ్చిరెడ్డి బుధవారం పరీక్షా ఫీజు చెల్లించి ఉదారతను చాటుకొన్నారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి హెల్పింగ్‌హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు విజయ్‌కుమార్ బుచ్చిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఆయన పరీక్ష ఫీజును పాఠశాల ప్రధోనోపాధ్యాయులు పురుషోత్తంకు మొత్తం ఫీజును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని వారికి హామీఇచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సొసైటీకి, విద్యార్థులకు బాసటగా నిలిచిన బుచ్చిరెడ్డికి అధ్యాపకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రూ.10 నాణేలు తీసుకోవట్లే

- ఆర్బీఐ నిబంధనలు పట్టని వ్యాపారులు
- ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు

షాపూర్‌నగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): అన్ని వర్తక సముదాయాల్లో కొనుగోలుదారుల ఇచ్చే 10, 20 నాణేలు తీసుకోవాలని, లేకపోతే జైలుకి వెళ్ళాల్సి ఉంటుందని ఆర్బీఐ తాజా ప్రకటన జారీచేసిన సంగతి విదితమే. కానీ దీనికి విరుద్ధంగా కొందరు వ్యాపారులు నాణేలను తిరస్కరిస్తున్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్నాటక, యూపీ తదితర రాష్ట్రాల్లో ఇవి చెల్లుబాటులో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు చెల్లుబాటు కావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనోపాధిని వెతుక్కుంటూ హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. అలా వచ్చినవారు ఆ రాష్ట్రాల్లో చెల్లుబాటవుతున్న 10, 20 నాణేలను కొనుగోలు నిమిత్తం ఇస్తుంటే ఇక్కడ తిరస్కరిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆర్బీఐ ఉత్తర్వుల మేరకు అన్ని షాపుల్లో ఇవి చెల్లేవిధంగా అధికారులు చర్యలు చేపట్టడంతో పాటు వ్యాపారులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. డిజిటల్ మనీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫోన్‌పే, గూగుల్‌పే, అమెజాన్‌పే, భారత్‌పే, ఏటీఎంలకు అలవాటు పడి 10, 20 నాణేలు, కొంచెం చిరిగిన నోట్లను తిరస్కరిస్తున్నారు.



ఇరవై రూపాయల నాణేలు

డిజిటల్ పేమెంట్‌లు తెలియని వారు తమవద్ద ఉన్న నాణేలను ఏమి చేయాలో తెలియని సందిగ్ధంలో ఉన్నారు. 10, 20 నాణేలు చెల్లుబాటులోనే ఉన్నాయని వాటిని తిరస్కరిస్తే ఐపీసీ సెక్షన్ 124 ప్రకారం ఫిర్యాదు చేయాలని, విచారణలో రుజువైతే మూడు సంవత్సరాల వరకు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆర్బీఐ ఉత్తర్వుల్లో పేర్కొంది.

నాణేలు తీసుకోవడం లేదు



యూపీలో 10, 20 నాణేలు చెల్లుబాటు అవుతున్నాయి. ఇక్కడ మాత్రం తీసుకోవడం లేదు. అక్కడ నుంచి తెచ్చుకున్నవి ఇక్కడ చెల్లుబాటు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాను. అన్ని ప్రాంతాల్లో చెల్లుబాటులో ఉన్నవాటిని ఇక్కడ ఎందుకు తీసుకోవడం లేదో తెలియని పరిస్థితి. అధికారులు దీనిపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కల్పించాలి.

- జావేద్, షాపూర్‌నగర్

అవగాహన కల్పించాలి



నాణేల చెల్లుబాటు విషయంలో క్రయ విక్రయదారులకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ఆమోదించిన కాయిన్స్ అన్ని చోట్ల చెల్లుబాటయ్యేలా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి. ప్రజల్లో అనుమానాలు నివృత్తి చేసే బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుంది.

- వెంకటేష్, శివాలయనగర్